18వ నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,25 సెప్టెంబర్ 2024


## సిఎం చంద్రబాబుకు రూ. 95 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని

### దాతల సాయం మరువలేనిదని సీఎం వ్యాఖ్య

**కైకలూరు, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి కైకలూరు నియోజకవర్గం తరపున సేకరిం చిన విరాళాలు మొత్తం రూ.95లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేసిన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఈసందర్భ ంగా కామినేని మాట్లాడుతూ విరాళాలు ఇచ్చిన వారు చేపల రైతులకు, ఎన్ డి ఏ నాయకలకు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికీ, వ్యాపారులకు, సొసైటీ సభ్యులకు, విద్యార్థులకు, విద్య సంస్థలకు, మీడియా సోదరులకు, స్వయం సహాయక సంఘాలకు, అనేక గ్రామాల సర్పంచులకు విరాళాలు సేకరణకు సహకరించిన దాతలు అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న తిరుపతి నూతన ఈఓగా యన్‌వియస్‌యన్ మూర్తి బాధ్యతల స్వీకారం

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన చిన్న తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కార్యనిర్వ హణ అధికారిగాన్ వియస్‌న్ మూర్తి మంగళవారం సాయం త్రం 4 గంటలకు మాధవ కళ్యాణ మండపం నందుబా ధ్యతలు స్వీకరించారు.అలాగే ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన కార్యనిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు బదిలీపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలమునకు వెళుతున్న సందర్భంగా వారికి దేవస్థానం చైర్మన్, సిబ్బంది ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

# రాష్ట్రంలో ప్రతీరైతు సంతోషంతో ఉండేలా ప్రత్యేక విధానం

### రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖామంత్రి పార్థసారథి

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రతీ రైతు సంతోషంతో వ్యవసాయం చేసేలా ప్రత్యేక విధానాన్ని రూపొందిం చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.మండలంసగ్గూరు గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విత్తో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయం,యువతకు ఉపాధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రతీరైతు సంతోషంతో వ్యవసాయం చేయడమేకాక, యువతను వ్యవసాయం వైపు మరల్చేందుకు వరి నాటు యంత్రాలు, పంటకోత మిషన్లు, డ్రోన్ల ద్వారా ఎరువులు పురుగుమందులు చల్లడం వంటివి సాగులో ఆధునిక టెక్నాలజీని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా డ్రోన్లలో కృత్తిమ మేధస్సు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. వీటిని కొనుగోలుకురైతులకు ప్రభుత్వం 50 శాతం వరకు సబ్సిడీని అందిస్తుందని మంత్రి తెలిపారు.వ్యవసాయంలో రాష్ట్రంలో 70 నుండి 80 శాతం మంది కౌలు రైతులేనని, బ్యాంకర్లు అందించే పంట రుణాలు లక్ష కోట్లలో కేవలం వెయ్యి నుండి 2 వేల కోట్ల మాత్రమే కౌలు రైతులకు రుణాలు అందిస్తున్నారని, ఈ పద్ధతిని మార్చి కౌలు రైతులందరికీ బ్యాంకర్లు రుణ సౌకర్యం కల్పించేలా సాగుచేసే కౌలు రైతుల పేరిట సంవత్సరం పాటు చెల్లుబాటు అయ్యేలా వ్యవసాయ శాఖాధికారులు ధ్రువీకరణ పత్రాన్ని జారీచేస్తారన్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సమస్యను పరిశీలించి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన ధాన్యం బకాయిల సొమ్మును 1640 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల కారణంగా ఆస్థి, పంట నష్టపోయిన వారికి ఈనెల 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిహారాన్ని బాధితుల ఖాతాలో జమచేస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో 5,786 మంది రైతులకు 7 కోట్ల రూపాయల పంటనష్ట పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలో బుధవారం ముఖ్యమంత్రి వేస్తారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తిచేసి నూజివీడు ప్రాంత రైతుల సాగునీటి కష్టాలను తీరుస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. తెలంగాణా ప్రభుత్వంతో మాట్లాడి నాగార్జునసాగర్ ద్వారా నూజివీడు ప్రాంత రైతులకు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో సాగునీరు అందిస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నూజివీడు నియోజకవర్గంలో చెరువులకు గండ్లు పడ్డాయని, వాటిని 32 కోట్ల రూపాయలతో మరమ్మత్తులు త్వరలోనే చేయిస్తామని మంత్రి పార్థసారథి ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశానికీ వెన్నుముక రైతన్నని, జిల్లాలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా తక్కువ సాగు ఖర్చుతో అధిక దిగుబడి సాధనకు తీసుకోవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులు గురించి వ్యవసాయాధికారులు ప్రతీ గ్రామానికి వెళ్లి రైతులకు అవగాహన కలిస్తారన్నారు.అనంతరం డ్రోన్ల ద్వారా పొలాల్లో ఎరువులు, పురుగుమందుల చల్లడం మంత్రిపరిశీలించారు.వ్యవసాయశాఖ,పశుసంవర్ధక శాఖాధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, డా. నెహ్రూ బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్, సూక్ష్మ సేద్య పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రవికుమార్, నూజివీడు వ్యవసాయాధికారి చాముండేశ్వరి, తాసిల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ అబ్దుల్ సలామ్,టీడీపీ నాయకులు అరేపల్లి శ్రీనివాసరావు, నక్కనబోయిన వేణు, దొండ్లపాటి ఏసుపాదం, వీరబత్తిని జోషిబాబు, కె. వేణు బాబు ఎస్ ఎస్ బాబు,,వివిధ శాఖల అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే ఎన్డీఏ ప్రభుత్వం

### కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**మొగల్తూరు, మేజర్‌న్యూస్:**అభివృద్ధి చేసి చూపేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఅని, అభివృద్ధికి రోల్ మోడల్‌గా ఎన్డీఏ ప్రభుత్వం నిలుస్తుందని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం మండలంలోని శే రే పాలెంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జరిగినసభకు గ్రామ సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు అధ్యక్షత వహించగా సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి నర సాపురం- మొగల్తూరు-బంటుమిల్లి మీదుగా మచిలీపట్నం వరకూ రైల్వే లైన్ నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. మొగల్తూరులో ఈరైల్వే లైన్కు స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర రాజడానికి రూ.15వేల కోట్లు. పొలవరంకు రూ. 12వేల కోట్లు కేంద్రం నుండి అదించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లా డుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా సామాజిక పించన్లు పెంపుదల, మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీపావళి పండుగ నుండి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఆందించనున్నామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో అధిక నిదులు తీసుకువచ్చి అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నియోజక వర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈసభలో నాయకులు కొల్లాటి గోపికృష్ణ నిప్పులేటి తారక రామారావు, గట్టెం శ్రీను, పులపర్తి త్రిమూర్తులు, కవురు శ్రీనివాస్, లక్కు బాబి దూషణపుడి సత్యనారాయణ కత్తులు వాసు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రైకార్ ఛైర్మన్‌గా నియమితులైన బొరగంను అభినందించిన ఎంపీ పుట్టా మహేష్

**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ఆర్థిక సహకార సంస్థ (ఏపీ ట్రైకార్) చైర్మన్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ పోలవరం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్‌కు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్‌కుమార్ అభినందనలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి అంకితభావంతో పనిచేసిన నేత బొరగం శ్రీనివాస్ గతంలో పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గా పనిచేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కోసం ఆయన తన స్థానాన్ని త్యాగం చేసి, పార్టీ ఆశయాల పట్ల తన నిబద్ధతను ప్రదర్శించారు.తెలుగుదేశం పార్టీ పట్ల బొరగం శ్రీనివాస్‌కున్న విధేయతను, అంకితభావాన్ని గుర్తించిన యంపి పుట్ట మహేష్ కుమార్ ఆయన నియామకంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలు నారా చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్‌లకు పలుధఫాలు, వ్యక్తిగతంగా సిఫార్సు చేశారు.
ఉపాధ్యాయ వృత్తి నేపథ్యం నుంచి ట్రైకార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాస్ ప్రయాణం ఆయన అసాధారణ నాయకత్వానికి, దార్శనికతకు నిదర్శనం.ఈ నియామకం ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన వర్గాల్లో సానుకూల మార్పును తీసుకువస్తుందని భావిస్తున్నానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.

## పార్టీకి విధేయులైన వారికి ఎప్పుడు గుర్తింపు

### రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి నేత 'బొరగం'

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పోలవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బోరగం శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ట్రై కార్ కార్పొరేషన్ చైర్మన్‌గా మొదటి జాబితాలోనే తన పేరును ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేశానని నా కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర టైకార్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్‌గా ఎన్నికైన బొరగంశ్రీనివాసరావుని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభినందించారు.ఇద్దరి నాయకత్వంలోనియోజకవర్గాన్ని అభివృద్ధి లో దూసుకుపోవాలని పలువురు నాయకులు అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు, అభిమానులు బొరగం శ్రీనివాసరావుకి అభినందనలు తెలియజేశారు.

# పరిశుభ్రత, పచ్చదనం ఆరోగ్యవంతమైన సమాజానికి దోహదం

### - జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు,మేజర్‌న్యూస్:**పరిశుభ్రత,పచ్చదనం,దేహదారుఢ్యం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యతో పాటు దేహదారుఢ్యం కూడా అవసరమని ఈ విషయాన్ని తెలియ చెప్పడానికే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు పచ్చదనంతో నిండి ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయటం, వేరొకరు వచ్చి అనేది ఉండకూడదని మన స్వభావంలో, మన సంస్కారంలో భాగంగా పరిశుభ్రత ఉండాలన్నారు. మనమే చెత్తకు కేటాయించిన ప్రదేశంలో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు.శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మన తణుకు పట్టణం పచ్చదనం, పరిశు భ్రతలో ఉత్తమంగా ఉండేదని గత ప్రభుత్వ హయాంలో అది కొరవడిందన్నారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంచి పాలన అందించే దిశగా ముందుకు వెళ్తున్నారని, మన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తణుకు పట్టణంలోని శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సుమారు 6 వేల మంది విద్యార్థులతో 2కే రన్ పచ్చదనం పరిశుభ్రతపై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, స్లోగన్స్ ఇస్తూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. 2కె రన్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మెమెంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జ్ ఆర్డిఓ మరియు కె.ఆర్.సి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, తదితరుల పాల్గొన్నారు.
ఎపారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యం..అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.మెడికల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, తహసిల్దార్ అశోక్ వర్మ, డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ సూర్యనారాయణ, వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం

### స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 7 వైద్య శిబిరాలలో 1074 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**భీమవరం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజంఆరోగ్యంగా ఉంటుందనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో భాగంగా జిల్లా వ్యాప్త ంగా పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమ, మంగళవారాల్లో జిల్లా వ్యాప్తంగా 7 వైద్య శిబిరాలను నిర్వహి ంచి 1,074 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.మొదటిరోజు సోమవారం భీమవరం మున్సి పల్ కార్యాలయంలో,ఏరియా హాస్పిటల్స్ తాడేపల్లి గూడెం,పాలకొల్లు, నర్సాపురం, ఆకువీడు, పెనుగొండలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు నందు 505 మందికి, అలాగే రెండో రోజు మంగళవారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మిగతా ఏరియా హాస్పిటల్స్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు నందు 569 మందికి వైద్య పరీక్షలను నిర్వపి ంచడం జరిగిందని తెలిపారు.గత రెండు రోజులుగా నరసాపు రంలో 181 మందికి, తాడేపల్లిగూడెంలో 261, ఆకివీడులో 43, పెనుగొండలో 100,తణుకులో 164,భీమవరంలో 216, పాలకొల్లులో 109 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని, రిపోర్టులు ఆధారంగా వారికి వైద్యసహా యం అందించడం జరుగుతుందని తెలిపారు .ప్రతివిభాగంలో స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. స్త్రీవ్యాధులకు గైనకాలజిస్టులను,అలాగే జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, ఆప్తమాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.జిల్లాలోని ప్రతి ఒక్క పారిశు ద్ధ్య కార్మికుడు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## నర్సాపురంలో స్వచ్ఛత హీ సేవ

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య, వైస్ చైర్మన్తొత్తపల్లి నాని,ఆర్ఐ నానాజీతదితరులు పాల్గొన్నారు.

## దత్తత పిల్లల్ని కన్నబిడ్డల లాగా చూసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** దత్తత ఇచ్చిన పిల్లల్ని కన్నబిడ్డలుగా చూసుకుని వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరెట్లో మంగళవారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన పాతకోటి సురేందర్, విజయ లక్ష్మి దంపతులకు మనోజ్ అనే బాలుడిని, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మేనకేతన్ మహరణ, సంధ్య మహరణ దంపతులకు మహేష్ అనే బాలుడిని దత్తత ఫైనల్ ఆర్డర్‌ను కలెక్టర్అందజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తల్లితండ్రులు దత్తత తీసుకున్న పిల్లలపట్ల ప్రేమ ఆప్యాయత చూపించాలని, వారికి ఉన్నత విద్య అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. దత్తత ఇచ్చిన రెండునెలల తరవాత తల్లితండ్రులువారిని ఏ విధంగా చూసుకుంటున్నారు అని పరిశీలించి,వారి శారీరక ఎదుగుదల అన్నీ పరిశీలించిన తరవాత ఫైనల్ దత్తత ఉత్తరువులు అందించడం జరుగుతుందన్నారు. దత్తత తీసుకున్న పిల్లలకు చట్ట ప్రకారం అన్ని హక్కులు సంక్రమిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మావతి,జిల్లా బాలలసంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి మరియు శిశు గృహం మేనేజర్‌కే భార్గవి పాల్గొనడం జరిగింది.

## స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగస్వామ్యం అవ్వండి

### క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, అభిప్రాయాన్ని తెలియచేయండి

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర విజన్ -2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు/అభిప్రాయాలను అందజేసి.. ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిస్వర్ణాంధ్ర 2047 కోసం ప్రజలు, విజ్ఞులు, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలుపంచు కోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.
స్మార్ట్ ఫోన్ నుండి.. http://swarnandhra.ap.gov.in/Sugge stions.లింక్‌తో వచ్చే క్యూఆర్ కోడ్ ద్వారా పాల్గొని.. గౌ.ముఖ్యమంత్రి ఫోటోతో పాటు సంతకంతో కూడిన సర్టిఫికేట్‌ను స్వీకరించండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసే విధానం.. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, మీ పేరు, ఫోన్ నెంబర్, ఈ మెయిల్, ఇతర వివరాలు పొందుపరచాల్సి ఉందన్నారు. మీ మొబైల్‌కి వచ్చే ఓటిపి నమోదు చేసి, ప్రశ్నావళిలో ఇచ్చిన ప్రతిపాదనలని మీ ఐచ్ఛికం లేదా మీ అబి ప్రాయాన్ని తెలియజేయగలరు. పూర్తిగా ప్రశ్నావళి పూర్తి చేసిన తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోతో కూడిన సర్టిఫికేట్ జారీ చెయ్యడం జరుగుతుంది. వాటిని డౌన్లోడ్ చేసుకుని ఉచితంగా పొందవచ్చుఅన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు,మేజర్ న్యూస్:ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం భీమ డోలు మండలం గుండుగొలను గ్రామంలో ఎమ్మెల్యే ధర్మరాజు కూటమి శ్రేణులు, అధికా రులతో కలిసి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ధర్మరాజు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలో గాడితప్పిన పాలనను పట్టాలెక్కించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ధర్మరాజు పేర్కొన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు శిరిబత్తిన కొండబాబు, ప్రత్తి మదన్, పట్నాల వెంక టేష్ బాబు,దూసనపూడి పుల్లయ్యనాయుడు,ఎంపీడీఓ పద్మావతిదేవి, ఎంఈవోలు శ్రీనివాసరావు,భాస్కరకుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వంలో 'దేశం' నేత నాయుడు అభిమానులు

నర్సాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలో ఏడవ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు పాల్గొ న్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రతి గడపగడపకి కరపత్రాలు , స్టిక్కర్ లు పంపిణీ చేశారు.

# రూ.297 కోట్లతో రోడ్ల అభివృద్ధి

### రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారధి

ఆగిరిపల్లి,మేజర్న్యూస్ : దెబ్బతిన్న రోడ్లను 297 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఆగిరిపల్లి మండలంలో రూ. 35. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి మంగళవారం శంఖుస్థాపనలు చేశారు.మండలం సగ్గూరులో 8.5 లక్షల రూపాయలతో యాదవుల బజార్ వద్ద నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారి అభివృద్ధి ని నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రంలో ఎక్కడచూసినా గోతులు పడిన రోడ్లు, అటువంటి రోడ్లపై ప్రయాణాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారన్నారు. రవాణా, రహదారులు బాగుంటేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గినతరవాత నుండి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి చెప్పారు. జిలాల్లోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలోని దెబ్బతిన్న రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి తెలియజేసారు. అనంతరం కొమ్మూరు గ్రామంలో రూ. 12 .05 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు పనులకు, వట్టిగుడిపాడు గ్రామంలో రూ.14. 55 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్ర మంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ జాన్ మోషే, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, డా.నెహ్రూ బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్, సూక్ష్మ సేద్య పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రవికుమార్, తాసిల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ అబ్దుల్ సలామ్, స్థానిక నాయకులు,వివిధ శాఖల అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## నెలమూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

పెనుమంట్ర,మేజర్న్యూస్:నెలమూరు గ్రామంలో ఆచంట నియోజ కవర్గం ఎన్డీయే శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరి గింది, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెనుమంట్ర మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో భాగంగా చేసిన అభివృద్ధి సంక్షేమం మరియు చేయబోయే పథకాల అమలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది కార్యక్రమంలో నెలమూరు సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్డీఏ కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది మెడికల్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వడలిలో పాలం పిలుస్తోంది

పెనుగొండ,మేజర్న్యూస్:పెనుగొండ మండలం వడలి గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు వ్యవసాయంలోని ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని మండల వ్యవసాయ అధికారిణి పి.స్పందన తెలియజేశారు.పెనుగొండ మండలం వడలి గ్రామం నందు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవ సాయ పద్ధతులను నేర్పించడం ద్వారా వారికి ఎంతో మేలు ఉంటుందని అన్నారు.వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు పొందుకుంటూ, వ్యవసాయిలం లాభసాటిగా మార్చుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బాబు రాజేంద్రప్రసాద్, కొండవీటి శ్రీనివాసరావు,కూటమి కార్యకర్తలు,సంబంధిత అధికారులు ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం గిరిజన దర్బార్..

### జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్: ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో ధాత్రి రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలలో మీ కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమ వారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అందు బాటులో ఉండటం జరుగుతుందని తద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. కోట రామచంద్రపురం ఐ.టి.డి.ఏ వద్ద ప్రతి బుధవారం జరిగే గిరిజన దర్బార్ ని ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండుటవలన అదే రోజు గిరిజన ప్రజా సమస్యలను నేరుగా గాని, వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సంభందిత అధికారులతో చర్చించి పరిష్కరించవచ్చన్నారు. ఏజెన్సీ మండలాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ మార్పుని గమనించి తమ సమస్య లను ప్రతి సోమవారం ఐ.టి,డి.ఏ., కె.ఆర్.పురం కార్యాలయము వద్ద జరుగు గిరిజన దర్బార్ కార్యక్రములో తెలియజేయాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియో గపరుచుకోవాలి

పెదవేగి,మేజర్న్యూస్ :ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పెదవేగి వ్యవసాయ అధికారిని ఎం ప్రియాంక సూచించారు. మంగళవారం పెదవేగి మండలం తాళ్ల గోకవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి రైతులకు అనేక రాయితీలను అందించడం జరుగుతుందని, ప్రతి రైతు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవా లని ఆమె తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన సూచనలు, సలహాలను ఉద్యాన శాఖ అధికారితో కలసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్ సురేష్ బాబు, ఎంపీటీసీ ఎంపీటీసీ రాజారత్నం, సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ సిహెచ్ఎస్ కుమారి, మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా జట్ల ఎంపిక

పెదవేగి,మేజర్న్యూస్:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో 19 విభాగం బాల బాలికల రగ్బీ జిల్లా జట్ల ఎంపిక పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని విద్యాలయాల నుంచి వచ్చిన విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో బాలుర, బాలికల జిల్లా జట్లను ఎంపిక చేసామని ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.జయరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన చెప్పారు. గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు ఎంపిక పోటీలను ప్రారంభిం చారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచి, జిల్లా కీర్తిని మరింతగా పెంచాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. గురుకుల విద్యాలయం పీఈటీ గురుమూర్తి, వివిధ విద్యాలయాలనుంచి వచ్చిన పీడీలు, పీఈటీ లుపాల్గొన్నారు.

# రైతులకు అండగా పాలం పిలుస్తోంది

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

పెంటపాడు, మేజర్న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంటపాడు మండలం దర్శిపరు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెంటపాడు మండలం లో 2024వ సంవత్సరం ఖరీఫ్ లో 20,302 ఎకరాల్లో వరి సాగు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పంట బుకింగ్ కింద రైతులు తాము వేసిన పంటలను వ్యవసాయ శాఖ ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని అలాగే ఈ ఖరీఫ్ పంటకాలానికి అన్ని రకాల ఎరువులను కలిపి 5293 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ప్రస్తుతం 1423 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు పెంటపాడు మండలంలో అందుబాటులో ఉన్నాయని, ఎరువుల లభ్యతకు ఎటువంటి కొరత లేదని తెలియజేశారు. అలాగే ఎలుకల నియంత్రణ గురించి మాట్లాడుతూ పెంటపాడు మండలానికి 13 కిలోల బ్రొమోడియోలిన్ రసాయనాన్ని రైతులకు ఉచితంగా 100శాతం సబ్సిడీపై సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకున్నా మని తద్వారా 20,302 ఎకరాల్లో ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి తగు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. పొలంబడి కార్యక్రమం కింద సెప్టెంబర్ 24వ తేదీ నుండి మొదలుపెట్టి ప్రతి మంగళ బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి గ్రామంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇన్ పుట్ సబ్సిడీ కింద ఖరీఫ్ 2024 జూలై మాసంలో కురిసిన అధిక వర్షాలకు 1086.49 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందని దీని నిమిత్తం 1.84 కోట్ల రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ 2297 మంది రైతులకు అందజేయడం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, అలాగే ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు 23.2 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందని దీని నిమిత్తం 3.94 లక్ష రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ 39 మంది రైతులకు అందజేయడం కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు 2236 మంది రైతులు గాను 1.88 కోట్ల రూపాయలు ఇన్ పుట్ సబ్సిడీ ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని చెప్పారు. సిసిఆర్సి కార్డులు పెంటపాడు మండలంలో 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి 9150 సిసిఆర్సి కిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 8263 సీసీఆర్సి కార్డులు కౌలు రైతులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి కౌలు రైతులకు రైతు మిత్ర గ్రూపులు, జాయింట్ లైబిలిటీ గ్రూపుల ద్వారా ఎప్పటి వరకు 470.40 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శిపర్రు గ్రామ రైతులు, గ్రామ సర్పంచ్, పుల్ల బాబి ,పాలూరి వెంకటేశ్వరరావు, దాసరి అప్పన్న కిలపర్తి వెంకట్రావు వ్యవసాయ శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కుక్కునూరులో పాలం పిలుస్తోంది

కుక్కునూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం కుక్కునూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.పొలం పిలుస్తోంది అనే కార్యక్రమానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ముందుగా పోలం పిలుస్తోంది పోస్టర్లను వ్యవసాయ శాఖ కార్యా లయం వద్ద ఆవిష్కరించారు అనంతరం రైతులతో కలిసి పొలం దగ్గరికి వెళ్లి పంట దిగుబడి ఏ విధంగా పెంచుకోవాలి, సాగులో మెలుకవులు, సోలార్ పద్ధతులు వ్యవసాయం ఎలా చేయాలి వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ రైతులకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశేట్టి యుగంధర్, జనసేనా ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, కోశాధిక ారి లక్ష్మణస్వామి , బిజెపి నాయకులు వరలక్ష్మి, పులి శీను, మాచర్ల రమణయ్య, , బాలాజీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని నూరుశాతం విద్యార్థులు వినియోగించుకోవాలి

### భోజన మెనూలో మార్పులపై సూచనలు, సలహాలు ఇవ్వండి

ఏలూరు, మేజర్ న్యూస్: జిల్లాలో మధ్యాహ్నం భోజనం పకడ్బందీగా నిర్వహించడానికి నూరుశాతంవిద్యార్థులు మధ్యాహ్నం భోజన పథకాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన మార్పులపై అభిప్రాయాన్ని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని గౌతమీ సమావేశ మందిరంలోరాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాల మేరకు మధ్యాహ్నం భోజనపథకాన్ని విద్యార్థులు నూరు శాతం వినియోగించు కోవడానికి మెనూకు సంబంధించిన మార్పులు, చేర్పులపై జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ వారు, తల్లిదండ్రులు, కుక్కులతో, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నూరుశాతం విద్యార్థులు మధ్యాహ్నం భోజన పథకాన్ని వినియో గించుకుంటున్న స్కూల్ హెడ్ మాస్టర్ల అభిప్రాయాన్ని ముందుగా తెలుసుకున్నారు. అలాగే బాగా మధ్యాహ్నం బోజన పథకంలో పూర్తిగా వెనుకబడిన పాఠశాలల సమాచారాన్ని తెలుసుకున్నారు.ఈసందర్భంగా సోమవారం నుంచి శనివారం వరకు మెనూలోను మార్పులపై వారి అభిప్రాయాలను ఒకొక్కరి దగ్గరి నుంచి సేకరించారు.మెనూలో పులిహోరను, సాంబారు బాత్‌ను, ఐదురోజులిచ్చే బాయిలర్ కోడిగ్రుడ్డును, రాగిజావను, విద్యార్థులు తినడానికి ఇష్టపడటంలేదని, దీనికి బదులుగా బాయిలర్ కోడిగ్రుడ్డును వేపుడుగా అలాగే సాంబార్ బాత్ కు బదులుగా అన్నం, సాంబారు విడి విడిగా అలాగే రాగిజావకు బదులుగా రాగిలడ్డును, పులిహోరను పూర్తిగా తొలగించి అన్నం ను మాత్రమే ఏర్పాటు చేసేలాగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో హాజరైన వారుకలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీరిచ్చిన అభిప్రాయాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. నాణ్యతగల రైస్ ను మధ్యాహ్నం భోజనానికి పంపే విధంగా సివిల్ సప్లై అధికారి ఆర్ఎస్ఎస్ రాజును ఆదేశించారు. ప్రతి పాఠశాలలో హెడ్ మాస్టర్లు, టీచర్లు వండిన వంటను రుచిచూసి కుక్కు కు అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. మధ్యాహ్నం భోజన పథకంకు సంబంధించిన అంశాలపై వంటచేసే వారికి కోడిగ్రుడ్డు నాణ్యత పరీక్షించడానికి అవసరమైన శిక్షణను వచ్చే మాసంలో ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ షరీఫ్ ను కలెక్టర్ ఆదేశించారు.

## బేకరీలు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లలో నిల్వ పదార్థాలు అమ్మితే చర్యలు

### – జెసి రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరిక

భీమవరం, మేజర్న్యూస్: జిల్లాలో హోటల్స్, బేకరీలు, స్వీట్ షాపుల్లో నిల్వపదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని, ఇక నుండి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.భీమవరం పట్టణంలో ఉండి రోడ్డులో ఉన్న స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ ను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రెస్టారెంట్ లో ఉన్న పదార్థాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొన్ని హోటల్స్‌లో నిల్వ ఆహార పదార్థాలు వండి అమ్మడం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈరోజు తనిఖీ లో భాగంగా స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ లో మటన్ కర్రీ, చిల్లీ పౌడర్ శాంపుల్స్ తీయించడం జరిగిందన్నారు. తీసిన శాంపిల్స్ను ల్యాబ్ కు పంపడం జరుగుతుందని, పరీక్షలలో కల్తీ అని తేలితే రిపోర్టులు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటాం అన్నారు. రోజులు కొద్ది మాంసము, ఆహార పదార్థాలను ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు.

ఆహార పదార్థాలపై ఫుడ్ కలర్స్ పూసి తాజాగా ఉన్నట్లు చూపిస్తున్నారని, ముందు రోజు తయారు చేసిన పదార్థాలను ప్రజలకు పెట్టినట్లు ఎక్కడైనానిర్ధారణ అయితే వారిపై ఎఫ్.ఎస్.ఎస్.ఏ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆహార పదార్థాలలో అనారోగ్యానికి దారి తీసే ఫుడ్ కలర్స్‌ను వాడుతున్నార న్నారు. ప్రజలకు తాజాగా వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే అందించాలని సూచించారు. స్వీట్ షాపులు, బేకరీలులో నిల్వ ఉంచినవి ప్రజలకు అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. తరచూ షాపులు తనిఖీలు చేయడం జరుగుతుందని, ఎఫ్.ఎస్.ఏ.ఐ లైసెన్సులు కలిగి ఉండాలని అలా లేని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఈ తనిఖీ సందర్భంలో జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఏ.ఎస్.ఆర్ రెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాస్ ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పాలకొల్లు,మేజర్న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ వంద రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళుతుందని కూటమి నాయకులు తెలిపారు. పాలకొల్లులో అంబేద్కర్ సామా జిక భవనంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు, నాయకులు మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు, పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు అహర్నిశలు ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలను అందించాలనే ధ్యేయంగా పనిచేస్తు న్నారని ప్రశంసించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టనష్టాలతో మెలిగారని నేడు సుఖ సంతోషాల తో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జీవీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్నేన నాయుడు రాష్ట్ర టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేనా రోజారమణి మహమ్మద్ జానీ పొట్నూరు శ్రీనివాస్ బిజెపి టౌన్ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ సెక్రటరీ కొండ కుమార్ జనసేన నాయకులు విన్నకోట గోపి 27వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ బీరా వెంకటరమణ బొంతు తిరుమలరావు మజ్జి జప్పారావు కిల్లారి రామారావు బీరక శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు,

## రైతు సంక్షేమం కోసమే పాలం పిలుస్తుంది -ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ :రైతుసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం మండలంలోని గొంది గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ,మత్స్య,పశు సంవర్ధక తదితర శాఖల అధికారులు సూచించే పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,పైడికొండల కృష్ణజై బాబ్జి,జి శ్రీనివాస్,కే నాగు, పి సత్యనారాయణ, స్వామి సిహెచ్ పెద్దిరాజు, కే శ్రీనివాసులు, సిహెచ్ హేమ, శ్రవణ్ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో దంతాల పాత్ర కీలకం

భీమడోలు,మేజర్ న్యూస్ : ఆరోగ్య పరిరక్షణలో దంతాల పాత్ర కీలకమని, భీమడోలు కి చెందిన ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ యు. చాందిని ప్రియ అన్నారు. భీమడోలు శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డి.సోహిని ఆధ్వర్యంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,సిబ్బందికి ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు దంతాల పరిరక్షణ, వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంశాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి సోహిని మాట్లాడుతూ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా పాఠశాలలో హెల్థి ఇండియా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ ఉదయ్ భాస్కర్, సమన్వయకర్త సిహెచ్ వెంకటేశ్వరరావు, మరియు ఎ.ఓ. ముఖేష్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు కారుణ్య హెల్పింగ్ హాండ్స్ వితరణ

**– నిత్యావసరాలు, వంట పాత్రలు, నగదు పంపిణీ**

**విజయవాడ/ ఏలూరు,మేజర్న్యూస్:** ఇటీవల విజయవాడలో సంభవించినటువంటి తుఫాను,వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు కారుణ్య హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సహాయం అందించినట్లు ఫౌండర్ గద్దం విజయ రాజు తెలిపారు. ఫౌండేషన్ మెంబర్స్ తలపెట్టిన సహాయక చర్యల్లో భాగంగా మంగళ వారం విజయవాడలో వివిధ ప్రాంతాల్లో బాగా ప్రభావితమైనటువంటి కండ్రిక, పాయకపురం, సింగ్ నగర్, రాజీవ్ నగర్,రాజరాజేశ్వరి పేట వాసులకి ఇంటింటికి తిరిగి నగదు, నిత్యవసరాలు, వంట సామాగ్రి పాత్రలు అందజేసినట్లు వివరించారు. వరద బాధితులకు కిట్లు దాదాపుగా వందకు పైగా కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు.సహాయం పొందిన వారు కారుణ్య హెల్పింగ్హాండ్స్ వారికి ధన్యవాదములు తెలియజేశారని విజయరాజు వివరించారు.

# ఆరోపణలు రుజువు చేస్తే
# నా ఆస్తి మొత్తం చంద్రబాబుకి రాసిచ్చేస్తా

**ఎమ్మెల్యే చింతమనేనికి సవాల్ విసిరిన కొల్లేరు వైసిపినేత మోరు రామరాజు**

**ఏలూరు, మేజర్న్యూస్:** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తనపైచేసినఆరోపణలను రుజువు చేస్తే తనకున్న యావదాస్తిని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి రాసిచ్చేస్తా నని, అలాగే తనపై భూమి ఆక్రమించుకున్నాడని చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే రుజువు చేయలేకపోతే చింతమనేని కూడా తనఆస్తి మొత్తాన్ని చంద్రబాబుకి రాసిస్తాడా అంటూ కొల్లేరు ప్రాంత నాయకులు, ప్రముఖ బీసీ నేత, వైఎస్ఆర్ సీపీ నాయకులు మోరు రామరాజు సవాల్ విసిరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం కలక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తనపై చేసిన ఫిర్యాదు పై ఘాటుగా స్పందించారు. వడ్డిగూడెం గ్రామంలో సర్వే నంబర్ 190 లో సుమారు 12 ఎకరాల 18 సెంట్ల భూమి అక్రమంగా ఆక్రమించుకున్నానని చింతమనేని చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు. వడ్డీగూడెం అవసరార్థం బయటి వ్యక్తుల వద్ద అప్పు తీసుకుని ఎకరం 1లక్షా 18 వేల రూపాయల చొప్పున 12 ఎకరాల 18 సెంట్లు భూమిని తనతో పాటు మరో ముగ్గురు వ్యక్తుల పేరున 2002, జూన్ నెల 17వ తేదీన అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కోటగిరి విద్యాధరరావు సమక్షంలో కొనుగోలు చేసి రిజిస్టర్ చేయబడి ఆభూమిలో చేపల చెరువు తవ్వించి గ్రామ ప్రజలకు ఆదాయం కల్పించామని అన్నారు. ఆచెరువును పూడ్చడానికి చింతమనేనికి సంబంధం ఏమిటని రామరాజు ప్రశ్నించారు.వడ్డిగూడెం గ్రామంతో పాటు సమాజంలో పరువు ప్రతిష్టలతో జీవిస్తున్న తన వ్యక్తిత్వానికి, తన కుటుంబ పరువుకు భంగం కలిగేలా తన పై ఎమ్మెల్యే తో పాటు మరో 12మంది ఆయన అనుచరులతో నాపై విడి విడిగా ఫిర్యాదులు చేసిన వ్యక్తుల పై పరువు నష్టం దావా వేస్తానని రామరాజు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాను వైఎస్ఆర్సిపి తరఫున ప్రచారం చేసినందు వల్ల కక్షగట్టి తనను ప్రజల ముందు,అధికారుల ముందు కించపరచడానికి అవమానించడానికి ఎమ్మెల్యే కుయుక్తులు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. చింతమనేనిపై తాను మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడమే కాకుండాపరువు నష్టందావా వేస్తానని హెచ్చరిం చారు. ఆయన తాటాకు చప్పట్లకు తాను బెదిరేది లేదన్నారు. కొల్లేటిలో ఆయన ఆగడాలు చెల్లబోవని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కొన్న 12 ఎకరాల 18 సెంట్లు భూమిపై చింతమనేని పెత్తనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను, తన గ్రామస్తులు కలిసి ఈ సమస్యను పరిష్కారం చేసుకుంటామన్నారు. తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కి,జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

## చేతివృత్తి దారులను ప్రోత్సహించండి

**అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొలిశెట్టి**

**తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్:** సొంతంగా హ్యాండ్ మేడ్ ద్వారా తయారు చేసే వారిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అర్బన్ మార్కెట్ను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం పట్టణంలోని తాలూకా ఆఫీస్ సెంటర్లో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసినఅర్బన్ మార్కెట్ దుకాణాలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన దుకాణాలలో సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరకే వస్తువులురావడంతో పాటు, చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు ఈఅర్బన్మార్కెట్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ అర్బన్ మార్కెట్ను తాడేపల్లిగూడెం పరిసర ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏడవ తేదీ నుండి ధాన్యం సేకరణ

**జేసీ ధాత్రి రెడ్డి వెల్లడి**

**భీమడోలు,మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 7వ తేదీ నుంచి ధాన్యం సేకరణ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముందస్తు సన్నాహాలలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి ధాన్యం సేకరణకు అవసరమైన నాణ్యమైన గోనెసంచులను పంపిణీకి సిద్ధం చేస్తున్నట్టు, జిల్లా సంయుక్త కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి తెలిపారు. పాతూరు గ్రామంలో వివిధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ధాన్యం సరఫరా చేసే రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి అధ్యక్షత వహించారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు అవసరమైన నాణ్యమైన గోనె సంచులను రైతు సేవా కేంద్రాల వద్ద, మండల స్థాయి గోదాముల వద్ద సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. కొన్నిచోట్ల రవాణా, దిగుమతికి కొంత సొమ్ములు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. రవాణా గాని, ధాన్యం దిగుమతి గాని ఏ విధమైన సొమ్ములు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. రైతులు ధాన్యం రవాణా సమయంలో రవాణా వాహనం సామర్థ్యం మేరకు మాత్రమే లోడు చేయాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు స్థలాలు లేని కారణంగా కొందరు రైతులు జాతీయ రహదారులపై ఆరబెడుతున్నారని, దీనికి సదరు అధికారులు అభ్యంతరాలు పెడుతున్నారని సంయుక్త కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని బాధ్యులతో మాట్లాడతానని కలెక్టర్ హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో డీఎస్ఓ సత్యనారాయణ రాజు, వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు ఉషా రాజకుమారి పలువురు మండల స్థాయి అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

నరసాపురం, మేజర్ న్యూస్:స్థానిక శ్రీ వైఎన్ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ 1&2 ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఎం.అంజ య్య ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడ ుతూ, 'ఎన్ ఎస్ ఎస్ అంటేనే సామాజిక సేవకు పెట్టింది పేరు.1969లో ప్రారంభించిన జాతీయ సేవా పథకం నేటికీ తమ సేవలను సమాజానికి అందిస్తూ, ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకు వెళుతుందన్నారు.స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి, యువత వ్యక్తిత్వం స్వభావాన్ని పెంపొందించే ప్రాథమిక లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టబడిందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడవలసిన భాధ్యత భావి భారత పౌరులైన మీ అందరి పైన ఉందని, నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య చెత్తని, ప్రజలలో చెత్త నిర్మూలనపై అవగాహన కల్పించి, ఆ సమస్యను మనం అరికట్టగలిగితే మనం, మన తరవాత తరం వారు చాలా ఆరోగ్యంగా ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదని' అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల జి.బి. మెంబర్ రిటైర్డ్ సైంటిస్ట్ ఆర్. వి. సుబ్బారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, హెచ్. ఆర్. డి. డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, హెల్త్ అండ్ నర్సింగ్ హెడ్ ఎల్.రాజేంద్ర ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ ఎస్.యాకోబు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి

**జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే రాధాకృష్ణ**

**అత్తిలి,మేజర్న్యూస్ :** జిల్లా నిరంతర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.మంగళవారం అత్తిలి మండలంలోని మంచిలి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివరించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృ ద్ధికి కృషి చేస్తామని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. విజయవాడ వర దల సమయంలో వరద బాధితులకు భరోసా, నమ్మకం ముఖ్యమంత్రి నింపారన్నారు. అభివృద్ధి అంటేనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుకొస్తారన్నారు.

వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే పేద వర్గాల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సామూహిక శ్రీమంతాలు నిర్వహణు..జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేదిక ముందు వరుసలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక స్టేజిని ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక సీమంతాలను నిర్వహించి పౌష్టిక ఆహారకిట్లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ఆశీర్వాదాలను అందజేశారు.

**ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం..**

**మంచి ప్రభుత్వం శాసనసభ్యులు రాధాకృష్ణ..** ఇది ప్రజలు కోరుకున్నమంచిప్రభుత్వమని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని తణుకు నియోజకవర్గం శాసన సభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజులలో అమలు చేసిన పథకాలు వివరించ డంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఆయనతెలిపారు.ఈసమావేశంలో తాడేపల్లి గూడెం ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి,అత్తిలి తాహసిల్దార్ దసిక వంశీ, డిఎం అండ్హెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ సీతారామయ్య,గర్భిణీస్త్రీలు,స్థానిక నాయకులు,అధికారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

**మంచిలి ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ ..** మంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సరైన వైద్య సహాయం అందడం లేదని ఫిర్యాదులు అందిననేపథ్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు.ఈ సందర్భంలో జిల్లాకలెక్టర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ను, ఆసుపత్రి సిబ్బందిని పిలిచి ప్రజలనుండి అందుతున్న ఆరోపణలపై ఆరా తీశారు. పేదలకు అందించే వైద్యంలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మళ్లీ ఇదే విధమైన ఫిర్యాదులు అందితే తప్పకుండా చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజును టిడిపి నుండి సస్పెండ్ చేయాలి

**ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి**
**పీవీ రావు మాల మహానాడు నేతల డిమాండ్**

**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఇటీవల కాళ్ళ మండలం ఏలూరుపాడు లో దళిత యువజన సంఘంవారు పెట్టిన భారతరాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెడ్కర్ బేనర్ ను ఉండి శాసన సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణరాజు ఉద్దేశయపూర్వకంగా ఉద్రేకంతో డా. బి. ఆర్. గుంజి గుంజి లాగేసి డా. బి.ఆర్.అంబెడ్కర్ని, భారతదేశంలో వున్న దళితుల ఆత్మభిమానం దెబ్బతీసేవిదంగా వ్యవహరించారని పలువురు ఆరోపించారు.ఈసందర్భంగా మంగళవారం పాలకొల్లు పివి రావు మాలమహానాడు కార్యాలయం నందు పి వి రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పందు అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబెడ్కర్ బేనర్ ను లాగేసిన ఎమ్ ఎల్ ఏ రఘురామ కృష్ణరాజును పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఏ రఘురామ క్రిష్ణంరాజు ను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చెయ్యటమే కాకుండా, ఎస్సి, ఎస్టి, అట్రాసిటి కేసుపెట్టాలి, భారతదేశంలో ఉన్నటువంటి దళితులందరికి బహిరంగ క్షమాపణ చెప్పాలి, లేనిపక్షంలో ఉభయ తెలుగు రాష్ట్రల్లో ఉన్నటువంటి వివిధ దళిత, ప్రజాసంఘాలు ఐక్యతతో గతంలో గరగపర్రు ఉద్యమం మించిన ఉద్యమం చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తాంబింప చేస్తాం, కాబట్టి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించి పార్టీ పరంగా రఘురామ కృష్ణంరాజుపై తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా నాయకులు జల్లి శ్రీనివాస్, నాతి శ్రీనివాస్, మధు, మానుకొండ శ్రీనుబాబు, కోటా రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.7 లక్షలు విలువైన బంగారం, వెండి, నగదు స్వాదినం

**ఇద్దరి అరెస్టు – జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ వెల్లడి**

**ఏలూరు, మేజర్ న్యూస్: ఈనెల** 21వ తేదీన ఉదయం సుమారు 09-00 గంటల సమయంలో నూజివీడు టౌన్లోని ఎంప్లాయిస్ కాలనీలో వల్లభనేని కాశీలక్ష్మి అన్నపూర్ణ, భర్త రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయములో తాళం వేసిన ఇంటిని లక్ష్యముగా చేసుకొని గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి సుమారు 7 లక్షల విలువైన బంగారం వెండి నగలు దోచుకున్నట్టు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ కిషోర్ తెలిపారు.ఈఘటనలో ఇతర నిందితులను అరెస్టు చేశామన్నారు. ఆఇంటి నుండి21 కాసుల బంగారు ఆభరణాలు, 8 కేజీలు వెండి సామానులు,రూ. 45 వేలు నగదును దొంగిలుంచ ుకొని పోయారు. మొత్తం వాటి విలువ రు. 7 లక్షల 10 వేలు అని తెలిపారు.ఈ కేసును సీరియస్ గా తీసుకుని ఏలూరు జిల్లా ఎస్పి కె. ప్రతాప్ కిషోర్ ప్రత్యేక బృందాలను నూజివీడు టౌన్ సిఐ పి. సత్య శ్రీనివాస్ ఆద్వర్యంలో నియమించినారు. 24 వ తేదీన ఉదయం 13-00 గంటల సమయంలో ఏలూరు డిఎస్పి పర్యవేక్షణలో నూజివీడు సిఐ పి. సత్య శ్రీనివాస్,నూజివీడు టౌన్ ఎఎస్ఐ ఖాసిం బేగ్ , పట్టణ పోలీసు స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్ రవీంద్ర బాబు, శ్రీనివాసరావు క్లూస్ టీమ్ హెచ్ సి బాల రమేశ్, చిన్న గాంధీ సెంటర్ లో వాహన తనిఖీ చేస్తుండగా ముద్దాయి లను అరెస్టు చేసినట్లు తెలిపారు.గురువెందుల వెంకట రమణ, తండ్రి : వేంకటేశ్వర రావు, మసీదుపాడు గ్రామము, గోపన్నపాలెం పంచాయతీ, దెందులూరు మండలం, బొంతు నరేంద్ర, తండ్రి: యేసురత్నం, మసీదుపాడు గ్రామము, గోపన్నపాలెం పంచాయతీ, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా అను వారిని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 21 కాసుల బంగారు ఆభరణాలు, 8 కేజీలు వెండి సామానులు రూ. 20 వేలు నగదు సీజ్ చేసి అరెస్టు చేసినట్టు ఎస్పీ వెల్లడించారు.నిందితుడ్ని పట్టుకొనుటకు కీలక పాత్ర వహించిన నూజివీడు సి ఐ సత్య శ్రీనివాస్, నూజివీడు టౌన్ ఎఎస్ఐ ఖాసిం బేగ్, పట్టణ పోలీసు స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్ రవీంద్ర బాబు, శ్రీనివాసరావు క్లూస్ టీమ్ ఎస్ ఐ పి. శ్రీనివాస రావు, హెచ్ సి బాల రమేశ్, హెచ్ సి శంకర రావు, పీసీ డి . ధర్మరాజు ను జిల్లా ఎస్పి కె. ప్రతాప్ కిషోర్ అభినందించారు.

# భావితరాలకు భవిష్యత్తును అందించాలి..

**నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ విజయ భారతి**

**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్:** గిరిజన విద్యార్థుల భావితరాలకు భవిష్యత్తును అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ విజయ భారతి అన్నారు. మండలంలోని అంతర్వేది గూడెం గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. వసతి గృహంలోని గదులను పరిశీలించారు. వంటశాలలోని వంట తీరును పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థుల వివరాలు ఉత్తీర్ణశాతం తదితరవివరాలనుపాఠశాల ప్రధానోపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి ఆహారం అందించాలని సూచించారు. భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలియజేశారు. దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారని అటువంటి చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలోని ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. ఆమెతోపాటు ఐటీడీఏ ఏ ఎం ఓ కొవ్వసు శిరమయ్య, ఏ టి డబ్ల్యూ ఓ శ్రీవిద్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు ముక్కయ్య, తెల్లం వెంకటేశ్వరరావు, అర్జున్ రావు తదితరులు ఉన్నారు.

## కుమారుడి అవయవదానం

ఆదర్శంగా నిలిచిన పోలిశెట్టి దంపతులు.

**వీరవాసరంలోశ్రీమురహరి పార్థివ దేహానికి విద్యార్థులు, స్నేహి తులు, ప్రజలు పూల వర్షం కురిపించి కన్నీటి వీడ్కోలు**

**భీమవరం,మేజర్న్యూస్ :** తమ కన్న బిడ్డను కోల్పోయిన దుఃఖంలో ఉన్నప్పటికీ, మరికొంతమంది ప్రాణాలు నిలిపేందుకు తమ కుమారుడి అవయవాలను దానం చేసిన తోకలపూడి గ్రామానికి చెందిన పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, నాగపుష్ప దంపతులు ఆదర్శంగా నిలిచారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడు మురహరి అవయవాలను దానం చేసి, అవయవ దానానికి గొప్ప ప్రాముఖ్యతను తెలియజేశారు.విజయవాడలో బీడీఎస్ చదువుతున్న మురహరి, ఈ నెల 21న తన స్నేహితుడితో కలిసి విశాఖపట్నం వైపు ద్విచక్రవాహనంపై వెళుతుండగా తుని సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మురహరి స్నేహితుడు అక్కడికక్కడే మరణించగా, మురహరి తీవ్ర గాయాలతో తుని ఆసుపత్రిలో చేరాడు. వైద్యులు అతడిని కాకినాడ లోని అపోలో ఆసుపత్రికి తరలించి, దరిశాక, అతడి అవయవాలను ఇతరుల ప్రాణాలను నిలబెట్టేందుకు దానం చేయాలని వైద్యుల సూచన మేరకు, పోలిశెట్టి దంపతులు అంగీకరించారు. మురహరి గుండె, కళ్లు, కిడ్నీలు, లివర్ వంటి ముఖ్య అవయవాలను మరికొందరికి దానం చేసి, గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన శ్రీమురహరికి, మండల ప్రజలు, విద్యార్థులు, పౌరులు కన్నీటి వీడ్కోలు పలికారు. మురహరి అవయవాలను దానం చేసిన పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, నాగపుష్ప దంపతుల త్యాగాన్ని ప్రశంస్తూ, అతడికి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళ వారం మురహరి పార్థివ దేహం స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా, విద్యార్థులు, నాయకులు, స్నేహితులు, గ్రామస్తులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, పూలు చల్లుతూ అశ్రునయనాల మధ్య వీడ్కోలు పలికారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వం పోస్టర్

**కైకలూరు, మేజర్ న్యూస్:** ఎన్డీయే కూటమి నాయకులు రాచపట్నం గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారో, లేదో తెలుసుకోవడం కోసం మండల స్పెషల్ ఆఫీసర్ కెఎస్ వి నాగలింగాచార్యులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామంలోని ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్ ను చేరవేయాలని, ఈ ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగే మంచిని వివరించాలని కోరారు. స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచార్యులు మాట్లాడుతూ గ్రామంలోని నాయకులు ఏదో చేశాంలే అని ఒకచోట ఫోటో దిగేసి అయిపోయింది అని చేతులు దులుపేస్తున్నారు, అలా కాకుండా ప్రతి ఇంటికి పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత మీపై ఉందనే విషయాన్ని మీకు తెలియజేయడానికి స్పెషల్ ఆఫీసర్ గా తనిఖీ చేయడానికి వచ్చానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు కైకలూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా, టిడిపి సీనియర్ నాయకులు యలవర్తి రామకృష్ణ, ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి ఈద వెంకటస్వామి, టిడిపి గ్రామ ఉపాధ్యక్షులు మానికొండ రాజారావు, బట్రాజు శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.